జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజా జ్యోతి

ప్రతి అక్షరం- ప్రజల కోసం

నిజామాబాద్

శుక్రవారం 7 జూన్ 2024 పేజీలు 8



నిజామాబాద్ : అభివృద్ధి, సంక్షేమ పథకాలకు అడ్డుగా మారిన పార్లమెంట్ ఎన్నికల కోడ్ గురువారం నాటితో ముగిసింది. మూడు మాసాలుగా ఎన్నికల కోడ్ అమల్లో ఉండడంతో కొత్తగా చేపట్టే అభివృద్ధి పనులు, సంక్షేమ పథకాల ద్వారా లబ్ధిదారుల ఎంపిక, ఇప్పటివరకు అమలవుతున్న పథకాలకు సంబంధించిన చేర్పులు, మార్పులు చేసుకునే అవకాశం లేకుండా పోయింది. కోడ్ ముగియడంతో అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలుపై ఆశలు పెట్టుకున్న ప్రజలు అవి ఏ మేరకు తమకు దక్కుతాయోనని ఎదురుచూస్తున్నారు. దేశవ్యాప్తంగా సార్వత్రిక ఎన్నికల షెడ్యూల్‌ను కేంద్ర ఎన్నికల సంఘం మార్చి 8వ తేదీన విడుదల చేసింది. అదే రోజు నుంచి ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చింది. దీంతో ప్రభుత్వపరంగా కొత్తగా అభివృద్ధి పనులు చేపట్టడానికి, కొత్తగా సంక్షేమ పథకాలను అమల్లోకి తీసుకరావడానికి అవకాశం లేకుండాపోయింది. ఈ ఎన్నికలు దేశవ్యాప్తంగా ఏడు విడతల్లో నిర్వహించారు. ఈనెల నాలుగో తేదీన ఎన్నికల కౌంటింగ్ నిర్వహించారు. గురువారం సాయంత్రం ఎన్నికల కోడ్ ముగిసింది. ఈనెల ఏడవ తేదీ నుంచి ఆయా ప్రభుత్వాలు అభివృద్ధి, సంక్షేమ పథకాలు చేపట్టేందుకు గ్రీన్ సిగ్నల్ లభించినట్లయ్యింది. ఆరు మాసాల క్రితం జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ తాము గెలిస్తే ఆరు గ్యారంటీ పథకాలను అమలుచేస్తామని ప్రకటించిన విషయం తెలిసిందే. ఆ ఎన్నికల్లో మెజార్టీ సీట్లు సాధించిన కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చింది. డిసెంబరు 7వ తేదీన రాష్ట్ర ముఖ్యమంత్రిగా రేవంత్‌రెడ్డి, మరో 11 మంది మంత్రులతో కలిసి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేశారు. అప్పటినుంచి ఎన్నికల సందర్భంగా హామీ ఇచ్చిన 6 గ్యారంటీ పథకాల అమలుపై దృష్టి సారించింది. 9వ తేదీన ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు రాష్ట్ర వ్యాప్తంగా ఉచితంగా ప్రయాణించే పథకాన్ని ప్రారంభించారు. అలాగే ఆరోగ్యశ్రీ పథకం ద్వారా అప్పటి వరకు 5 లక్షల రూపాయల వరకు అందిస్తున్న ఉచిత వైద్యాన్ని 10 లక్షల రూపాయలకు పెంచగా, ఆ పథకాన్ని కూడా అదే రోజు నుంచి అమల్లోకి తీసుకువచ్చారు.

# ముగిసిన 'కోడ్'




## వారం రోజుల్లోనే కోడ్ అమలు..

అయితే ఈ రెండు పథకాలను అమల్లోకి తీసుకువచ్చిన వారం రోజుల్లోనే ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చింది. ఉచిత విద్యుత్ అమలుకు నోచుకోని కుటుంబాల నుంచి దరఖాస్తులను స్వీకరించారు. అలాగే ఒక ఇంట్లో రెండు మీటర్లు ఉంటే రెండు మీటర్ల నంబర్‌లను దరఖాస్తులో పేర్కొనడంతో విద్యుత్ సిబ్బంది యాప్‌లో రెండింటిని నమోదు చేశారు. ఆయా మీటర్లలో ఏదైతే తక్కువ బిల్లు వస్తుందో దానికి ఉచిత విద్యుత్ పథకాన్ని వర్తింపజేశారు. అంతకంటే కాస్త ఎక్కువ బిల్లు వచ్చే మీటర్‌కు ఈ పథకాన్ని వర్తింప చేసేందుకు ఎడిట్ ఆప్షన్ కోడ్ వల్ల ఇవ్వలేదు. అలాగే చాలామందికి సబ్సిడీ గ్యాస్ ఇప్పటివరకు పడడం లేదు. ఈ విషయమై గ్యాస్ ఏజెన్సీల వద్దకు వెళ్లి చెక్ చేసుకున్నప్పటికీ సమస్య పరిష్కారం కాలేదు. వీటిని పరిష్కరించుకునేందుకు ఎన్నికల కోడ్‌ను ఎప్పుడు ఎత్తివేస్తారా అని ఎదురుచూస్తున్నారు. అలాగే గత ప్రభుత్వం అమలు చేసిన విధంగా రైతుబంధు ద్వారా యాసంగి సాగుకు 1,48,775 మంది రైతులకు సుమారు 132 కోట్ల సహాయాన్ని రైతుల ఖాతాల్లో జమ చేసింది. వానకాలం సీజన్ ప్రారంభమైనందున రైతు భరోసా పథకం కింద ఎకరానికి 7500, కౌలు రైతులకు, రైతు కూలీలకు ఏడాదికి 12000 చొప్పున అందజేస్తుందా, లేక పాత పథకాన్ని కొనసాగిస్తుందో తెలియడం లేదు. ఎన్నికల కోడ్ వల్ల ఈ పథకం గురించి ఎక్కడ కూడా ముఖ్యమంత్రి గానీ, మంత్రులు గానీ ప్రకటన చేయలేదు. అలాగే మార్చి నెలలో ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని ముఖ్యమంత్రి భద్రాచలంలో నిర్వహించిన సభ ద్వారా ఆరంభించారు. ఒక్కో నియోజకవర్గానికి 3500 చొప్పున ఇండ్లను ప్రభుత్వం మంజూరు చేసింది.

- సంక్షేమ పథకాల కోసం లబ్ధిదారుల నిరీక్షణ - ఉచిత విద్యుత్, సబ్సిడీ గ్యాస్ అందక ఇక్కట్లు
- ఇందిరమ్మ ఇళ్ల కోసం ఎదురుచూపులు - అభివృద్ధి పనుల్లో వేగం పెరిగేనా? - రైతు బంధు ఇస్తారా లేక రైతు భరోసానా?

## అంగరంగ వైభవంగా శ్రీ చౌడేశ్వరి మాతా శోభయాత్ర



3

## సబ్సిడీపై జీలుగు విత్తనాల పంపిణీ

2



- రైతులు సద్వినియోగం చేసుకోవాలి
- పిఏసిఎస్ చైర్మన్ అశోక్

# రెంజల్ సొసైటీ ఎరువులు సీజ్, కేసు నమోదు




**రెంజల్ ప్రజా జ్యోతి జూన్ 06 :** రెంజల్ ప్రాథమిక సహకార సంఘము ఎరువుల ఫర్టిలైజర్ ను సీజ్ చేసి, కేసు నమోదు చేసినట్లు మండల వ్యవసాయ అధికారి లక్ష్మీకాంత్ రెడ్డి తెలిపారు. వివరాలకు వెళ్తే మండల కేంద్రంలోని ఎరువులను విక్రయించే ఫర్టిలైజర్ లో ఎరువులను వ్యాపారం చేస్తున్న దానిలో ఫర్టిలైజర్ కంట్రోల్ ఆర్డర్(ఎఫ్ సి ఓ)1985 మరియు నిత్యవసర వస్తువుల చట్టం(ఈసీ-యాక్టివ్)1955 ప్రకారం సీజ్ చేసి, కేసు నమోదు చేసి, లైసెన్స్ సస్పెన్షన్ కొరకు జిల్లా కలెక్టర్ కు అందజేయడం జరిగిందని అధికారి తెలిపారు. సీజ్ చేయడానికి కారణాలు ఈవో పాస్ ద్వారా ఎరువుల విక్రయం చేయడం లేదని మరియు ఈవో పాస్ మిషన్ నిలువకు , గ్రౌండ్ నిల్వకు కి మరియు రికార్డులో నిల్వకు కి సంబంధం లేకుండా చాలా వ్యత్యాసం ఉన్నట్లు తెలిపారు. క్యాష్ మరియు క్రెడిట్ బిల్లును రైతులకు ఇవ్వకుండా వ్యాపారం కొనసాగిస్తున్నారని అధికారి తెలిపారు. గత సంవత్సరాల నుండి సొసైటీ చైర్మన్ కు మరియు కార్యదర్శి పలుమార్లు హెచ్చరించిన అప్పటికి తీరు మారకపోవడంతోనే రైతులకు ఇటు అధికారులకు, మోసాలకు గురిచేస్తున్నారని ఉద్దేశంతో దాడి చేసి సీజ్ ,కేసు నమోదు చేయడం జరిగింది అన్నారు.

# దేవాలయ భూములకు వేలం పాట

**రెంజల్ ప్రజా జ్యోతి జూన్ 06 :** మండలంలోని నీల గ్రామానికి చెందిన నీలకంఠేశ్వర ఆలయానికి సంబంధించిన భూమికి వేలంపాట నిర్వహించినట్లు దేవదాయ శాఖ అధికారిని కమల తెలిపారు. గురువారం నీలా గ్రామంలోని హనుమాన్ ఆలయంలో గ్రామస్తుల సమక్షంలో వేలంపాటను నిర్వహించారు. గతంలో ఆలయ అభివృద్ధి కొరకు గ్రామానికి చెందిన యజమాని సునీల్ నీలేఖర్ 27 ఎకరాల భూమిని అందజేశారు. అలయల భూమికి 16 ఎకరాల మూడు గుంటల భూమికి వేలంపాట నిర్వహించగా 1,60,700 రూపాయలు ఫౌండర్ దక్కించుకున్నారు. 11 ఎకరాల భూమి కబ్జాకు గురికావడం జరుగుతుందని పేర్కొన్నారు. దేవాదాయ ఫౌండర్ ఆధీనంలో 16 ఎకరాల మూడు గంటలకు బిడు సాగు మరియు 11 ఎకరాల కబ్జా భూమిని సాగు చేసి నాలుగు సంవత్సరాలుగాను 84 వేల రూపాయలు, ప్రతి సంవత్సరం 10 శాతం పెంచుతూ బోరు



వేయించి, డెవలప్మెంట్ చేసి ఇస్తానని యజమాని తెలిపారు. ఇట్టి భూమికి వేలంపాట నిర్వహించినట్లు దేవాదాయ శాఖ అధికారిని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ క్యాతం యోగేష్, మాజీ సర్పంచ్ రఘు, గ్రామస్తులు రాఘవేందర్, గంగాధర్, రామ్ చందర్, సుభాష్, శివ, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# ఎక్స్పై అయిపోయిన మందులను ఆసుపత్రి వెనకాల కాల్చివేత





**సిరికొండ జూన్ 6 ప్రజా జ్యోతి శ్రీనివాస్:** మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు మే నెలలో ఎక్స్పై డేట్ అయిపోయిన మందులను ఆసుపత్రి వెనకాల కాల్చివేశారు ఇట్టి విషయమై స్థానిక మండల వైద్యాధికారి అరవింద్ ను సమాచారం కొరకు ప్రజా జ్యోతి సంప్రదించగా సరియైన సమాధానం ఇవ్వకపోగా ఇలాంటి తప్పిదం మరో మారు జరగకుండా చూసుకుంటామని చెప్పడం ఆశ్చర్యానికి గురిచేస్తుంది ఈ విషయంలో వైద్యుని వివరణ అడుగుతున్న సమయంలో ఆస్పత్రిలో పనిచేస్తున్న జూనియర్ అసిస్టెంట్ ప్రకాష్ పత్రికా విలేకరులు స్థానిక వైద్యులు మాట్లాడుతున్న విషయాలను చాటుగా రికార్డు చేయడంతో ఇట్టి విషయాన్ని అడుగగా సదరు జూనియర్ అసిస్టెంట్ ప్రకాష్ తాను కూడా మండలానికి బాస్ అని రికార్డు చేసుకోవడం నాకు సరదా అని దుర్భాషలాడుతూ పత్రికా విలేకరులు ఆసుపత్రికి ఎందుకు వచ్చారని నిలదీయడంతో ప్రక్కనే ఉన్న మండల వైద్యాధికారి నోరు మెదపకపోవడంతో ఆసుపత్రిలో అవకతవకలు జరుగుతున్నాయని పలు అనుమానాలు వ్యక్తమవుతున్నట్లు మండల ప్రజలు మాట్లాడుకుంటున్నారు సదరు జూనియర్ అసిస్టెంట్ పైన ఫిర్యాదు చేస్తానని చెప్పి మండల వైద్యాధికారి తప్పించుకున్నారని ఆసుపత్రికి వచ్చే రోగులకు మందులు అందుబాటులో లేవని చెప్పి తప్పించుకుంటున్నారని చివరకి డేట్ అయిపోయాయని గుట్టుచప్పుడు కాకుండా ఆసుపత్రి వెనకాల వాటిని తగలబెడుతున్నారు కనీసం 100 మీటర్ల దూరంలో వాటిని తగలబెట్టాలని ఈ మధ్యనే ఆసుపత్రి పరిసరాలు ఆసుపత్రి రిపేరు చేయించారని కాల్చివేసిన మందులతో రోగులకు ఇబ్బందులు ఎదురవుతాయని ఇట్టి విషయాన్ని గ్రహించి సదరు ఉద్యోగుల పైన చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు కోరుతున్నారు.

# సబ్సిడీపై జీలుగు విత్తనాల పంపిణీ

## రైతులు సద్వినియోగం చేసుకోవాలి

## పిఏసిఎస్ చైర్మెన్ అశోక్



**మాక్లూర్,ప్రజాజ్యోతి,జూన్06:** పొలాలను సారవంతం చేసేందుకు గాను ప్రభుత్వం సబ్సిడీపై జీలుగ విత్తనాలు పంపిణీ చేస్తోందని విండో చైర్మెన్ బురోళ్ళ అశోక్ తెలిపారు.మాక్లూర్ మండల పరిధిలోని కల్లెడ ,గుత్ప, మాదాపూం ,రాంచంద్రపల్లి, డికంపల్లి, చిక్లీ,చిన్నాపూర్, మామిడిపల్లి,కేంద్రాలలో గురువారం రైతులకు సబ్సిడీపై జీలుగ విత్తనాలు విండో చైర్మెన్ అశోక్ పంపిణీ చేశారు.ఈ సందర్భంగా చైర్మెన్ మాట్లాడుతూ రసాయన ఎరువులు వేయడం వల్ల భూములు సారాన్ని కోల్పోతున్నాయని పేర్కొన్నారు.అందుకే ప్రభుత్వం వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో సబ్సిడీపై జీలుగ విత్తనాలు పంపిణీ చేస్తుందన్నారు.రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో విండో డైరెక్టర్లు,మండల వ్యవసాయ అధికారినీ పద్మ,ఏఈఓ ఉమాదేవి,కాంగ్రెస్ యువ నాయకుడు మహేష ,రైతులు ,తదితరులు పాల్గొన్నారు.

# మిషన్ భగీరథ కుళాయిల వివరాలను నమోదు చేయాలి




**రెంజల్ ప్రజా జ్యోతి జూన్ 06 :** గ్రామాలలో ఉన్నటువంటి మిషన్ భగీరథ కుళాయిల వివరాలను యాప్ లో నమోదు చేయాలని మండల అభివృద్ధి అధికారి శ్రీనివాస్ సూచించారు. గురువారం మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ కార్యాలయంలో అంగన్వాడీ కార్యకర్తలు మరియు ఐకెపి సిబ్బందితో పంచాయతీ కార్యదర్శి రాజేందర్ రావు సమక్షంలో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గత ప్రభుత్వం గ్రామాలలోని ప్రజలకు త్రాగునీటిని అందించాలని ఉద్దేశంతో మిషన్ భగీరథ పథకంలో భాగంగా నీటి కుళాయిలను ఏర్పాటు చేయడం జరిగిందని వాటి యొక్క వినియోగము మరియు నిరుపయోగంగా ఉన్నటువంటి వివరాలను గ్రామంలోని ఇంటింటికి వెళ్లి వివరాలను యాప్ లో నమోదు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీవో గౌస్ ఉద్దీన్, అంగన్వాడి కార్యకర్తలు సురేఖ, సుజాత, రజిత, రాజ్యలక్ష్మి, పద్మ, ఐకెపి వివోఏ లు తదితరులు ఉన్నారు.

# దూపల్లిలో బడిబాట కార్యక్రమం



**రెంజల్ ప్రజా జ్యోతి జూన్ 06 :** మండలంలోని దూపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు గణేష్ రావు ఆధ్వర్యంలో బడిబాట కార్యక్రమాన్ని ప్రారంభించారు. గురువారం గ్రామంలోని పలు కాలనీలో విద్యార్థుల తల్లిదండ్రులతో కలుస్తూ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు చేర్పించినట్లయితే వారికి బంగారు భవిష్యత్తు ఉంటుందని అవగాహన కల్పించారు. ప్రభుత్వ పాఠశాలలోనే విద్యార్థులకు మంచి విద్యను అందించాలని ఉద్దేశంతో ప్రభుత్వం విద్యార్థుల పలు సంక్షేమం పథకాలను ప్రవేశపెట్టడం జరిగిందన్నారు. ప్రైవేటు పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలోని విద్యార్థులకు విద్యను బోధించేందుకు ఉన్నతమైన విద్యను అభ్యసించిన ఉపాధ్యాయుల చేత విద్యాబోధన చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పిఆర్టియు మండల అధ్యక్షుడు, కార్యదర్శి సోమలింగం గౌడ్, సాయ రెడ్డి, ఉపాధ్యాయురాలు వెంకటలక్ష్మి, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ నిర్వాహకులు, ఉపాధ్యాయులు తదితరులు ఉన్నారు.

# అంగరంగ వైభవంగా శ్రీ చౌడేశ్వరి మాతా శోభయాత్ర



రుద్రూర్, జూన్ 6 (ప్రజా జ్యోతి) : రుద్రూర్ మండల కేంద్రంలో గురువారం శ్రీ రామలింగ చౌడేశ్వరి మాత శోభాయాత్రను దేవాంగ కులస్తులు అంగరంగ వైభవంగా ఘనంగా నిర్వహించారు. ముందుగా అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. దండకాలు, భాజా భజంత్రిలతో ప్రధాన వీధుల గుండా శోభయాత్ర కొనసాగింది. అనంతరం ఆలయం వద్ద అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు శ్యామ్ సుందర్ పహాడే, నూత్ పల్లి గణేష్, ఈర్వ శ్రీనివాస్, లోగం నాగరాజు, లోగం రాజేష్, గజానన్, కాట్రపు రాజు, ప్రసాద్, ఈర్వ నాగరాజు, క్రాంతి, ప్రణయ్, దేవాంగ కులస్తులు తదితరులు పాల్గొన్నారు.ం

# అందుబాటులో జీలగ విత్తనాలు

సిరికొండ జూన్ 6 ప్రజా జ్యోతి (శ్రీనివాస్: రైతులకు సబ్సిడీపై జీలుగ విత్తనాలు మండలంలోని గడ్కోల్ సొసైటీ లో అందుబాటులో ఉన్నాయని మండల వ్యవసాయ అధికారి వెంకటేష్ ఒక ప్రకటనలో తెలిపారు. జీలుగు విత్తనాలు కావలసిన రైతులు తమ యొక్క పట్టాదార్ పాస్ పుస్తకం జిరాక్స్,ఆధార్ కార్డు జిరాక్స్ లను తీసుకొని వెళ్ళగలరని, 60 శాతం సబ్సిడీపై 30 కిలోల జీలుగు బస్తా 1116 రూపాయలకి అందజేయడం జరుగుతుందన్నారు. పట్టాదారు పాస్ పుస్తకంలోరెండున్నర ఎకరాల పంట పొలం ఉంటే ఒక బ్యాగ్ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు.

# పిడుగుపాటుకు ఒకరు మృతి



రెంజల్ ప్రజా జ్యోతి జూన్ 06 : రెంజల్ మండలంలోని కళ్యపూర్ శివారులో పిడుగు పడి ఒకరు మృతి చెందిన సంఘటన చోటుచేసుకుంది. మండలంలోని దండిగుట్ట గ్రామానికి చెందిన బానోత్ పీరియా నాయక్ గురువారం సాయంత్రం సమయంలో కురిసిన వర్షంలో పిడుగుపాటు మామిడి చెట్టుపై పడడంతో అక్కడ ఉన్న పీరియా నాయక్ మృతి చెందాడు. మృతుడు గేదెలను మేపడానికి వెళ్లడంతో పిడుగు పడి అక్కడికక్కడే మృతి చెందడంతో గ్రామంలో మరియు కుటుంబంలో విషాదఛాయలు అలముకున్నాయి. ఇంట్లో కుటుంబానికి పెద్ద దిక్కు లేకుండా పోయాడని కుటుంబీకుల రోదనలు గ్రామస్తులను కాల్చివేశాయి. సంఘటనపై ఎస్ఐకి సమాచారాన్ని తెలుసుకోగా తమకు ఎటువంటి ఫిర్యాదు రాలేదని ఎస్ఐ పేర్కొన్నారు.

# ఏనుగుల రవీందర్ రెడ్డి అమెరికా పర్యటన పూర్తి చేసినందుకు స్వాగతం



కోటగిరి, జూన్ 6, ప్రజా జ్యోతి.: బాన్సువాడ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి నాయకులు ఏనుగుల రవీందర్ రెడ్డి వారి శ్రీమతి మంజుల, అమెరికా పర్యటన దిగ్విజయంగా ముగించుకొని నేడు సదేశానికి విచ్చేయుచున్న శుభవేళ వారికి ఇవే మా హృదయపూర్వక స్వాగతం సుస్వాగతం అని కాంగ్రెస్ పార్టీ కోటగిరి, పోతంగల్ ఉమ్మడి మండలాల మాజీ కో ఆప్షన్ సభ్యులు డాక్టర్ తెలిపారు.

# కోటగిరి మండలంలో అక్రమంగా ఈత చెట్లను తొలగిస్తే సహించేదే లేదు



కోటగిరి, జూన్ 6, ప్రజా జ్యోతి.: కోటగిరి మండల కేంద్రంలో లింగాపూర్ గ్రామంలో చెరుకట్టకు ఆనుకొని ఉన్న భూమిలలో అక్రమంగా రైతు చొరబడి జెసిబి ద్వారా ఈత చెట్లను తొలగించడం జరిగింది తెలంగాణ రాష్ట్ర గీత పని వాళ్ళ సంఘం రాష్ట్ర కార్యదర్శి విట్టల్ గౌడ్ మరియు గీత బృందం విషయంపై వెంటనే స్పందించి అక్రమంగా తొలగిస్తున్న ఈత చెట్లను జెసిబి ని అడ్డుకొని ఆపడం జరిగింది ఎక్సైజ్ నిబంధన ప్రకారం ఈత చెట్టును తొలగించాలంటే ఎక్సైజ్ అధికారుల ద్వారా అనుమతులు తీసుకొని ఉండాలని లేకపోతే ఈత చెట్టు తొలగించిన వారిపై పీడియాక్ట్ చట్టం నమోదు అవుతుందని చెప్పారు గీత కార్మికులకు ఈత చెట్లే వాళ్ళ కుటుంబ పోషణ అని రైతుకు వ్యవసాయం ఎట్లనో గీతా కార్మికులకు ఈత చెట్టు జీవనాధారం అని అన్నారు రైతులు ఎవరైనా ఈత చెట్లను తొలగించాలంటే ఎక్సైజ్ నిబంధన ప్రకారం అనుమతులు పొందాలి తప్ప ఈత చెట్లను అక్రమంగా తొలగిస్తే సహించేదే లేదని తెలంగాణ రాష్ట్ర గీత పని వారల సంఘం డిమాండ్ చేసింది ఎక్సైజ్ అధికారులు ఇప్పటికైనా స్పందించి తొలగించిన ఈత చెట్లపై పంచనామా చేసి గీత కార్మికులకుటుంబాలకు న్యాయం చేయగలరని లేనియెడల దశలవారీగా ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర గీతా పనివాళ్ళ సంఘం మండల అధ్యక్షులు బి వెంక గౌడ్, కార్యదర్శి శ్రీధర్ గౌడ్, సహాయ కార్యదర్శి పండరి గౌడ్, ఉపాధ్యక్షులు యాదగిరి గౌడ్, మరియు గీత కార్మికులు రాజా గౌడ్, శ్రీకాంత్ గౌడ్, మొగులా గౌడ్, రమేష్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

# ఆంధ్రప్రదేశ్ లో కూటమి గెలుపు పట్ల తెలుగు దేశం హర్షం



కోటగిరి, జూన్ 6, ప్రజా జ్యోతి. : ఆంధ్రప్రదేశ్ ఎన్నికలలో తెలుగుదేశం ఆధ్వర్యంలోని కూటమి అఖండ విజయం సాధించడం పట్ల తెలుగుదేశం పార్టీ నిజామాబాద్ జిల్లా శాఖ హర్షం వెలిబుచ్చుతున్నట్లుగా తెలుగుదేశం పార్టీ నిజామాబాద్ పార్లమెంటరీ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి,న్యాయవాది సి సీహెచ్. వి హన్మంతరావు తెలిపారు. తెలుగుదేశం పార్టీ కూటమి శాసనసభ్యులు,పార్లమెంట్ సభ్యులు అధిక సంఖ్యలో గెలవటం కోసం కృషిచేసిన టీడీపీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు,గెల్సిన శాసనసభ్యులకు హృదయపూర్వక శుభాకాంక్షలు, అభినందనలు తెలిపారు.తెలుగు రాష్ట్రాల అభివృద్ధి లో ముఖ్యపాత్ర వహించిన చంద్రబాబు నాయుడు సేవలను జాతీయ స్థాయిలో ఉపయోగించుకోవాలని ఎన్డీఏ కూటమికి ఆయన సూచించారు. నాల్గో పర్యాయం ముఖ్యమంత్రి పదవిని చేపట్టనున్న చంద్రబాబు నాయుడు కి నిజామాబాద్ జిల్లా తెలుగుదేశం పార్టీ నాయకులు,కార్యకర్తల తరపున అభినందనలు తెలిపారు.గత 5సంవత్సరాలుగా పతనావస్థలో ఉన్న ఆంధ్రప్రదేశ్ ను అభివృద్ధి పథంలో తీస్కొని రావడంతో పాటు ప్రజల స్థితి గతులను మెరుగుపర్చడం,నిరుద్యోగ సమస్యలు తీర్చడం తో పాటు సంపదను సృష్టించడం, అభివృద్ధి చేయడం, కేవలం చంద్రబాబు నాయుడు కె సాధ్యమని ఆయన అభిప్రాయ పద్దారు. చంద్రబాబు నాయుడు తో పాటు,నారా లోకేష్, పార్టీ నాయకులు ,కార్యకర్తలు, పొలిట్ బ్యూరో సభ్యుల కృషి,కూటమి మిత్ర పక్షాల సహకారం తో ఈ గెలుపు కి తోడ్పడ్డాయని ఆయన అన్నారు.తెలంగాణ ప్రాంతంలో తెలుగుదేశం సమస్తాగతంగా బలపడడానికి ఇది సరైన సమయం అని,ఆ దిశలో ఆలోచించాలని అయన విజ్ఞప్తి చేశారు.తెలంగాణా తెలుగుదేశం పార్టీ సామాన్య కార్యకర్తల అభిమానం ఎల్లప్పుడూ పార్టీ పైన,అధినేత చంద్రబాబు పైన అధికంగా ఉన్నాయని ఆయన అభిప్రాయపద్దారు.

## ఆంధ్రప్రదేశ్‌లో కూటమి గెలుపు పట్ల

# డాక్టర్ సునీల్ కుమార్ చౌదరి హర్షం వ్యక్తం చేశారు



కోటగిరి, జూన్ 6, ప్రజా జ్యోతి.: ఆంధ్రప్రదేశ్ ఎన్నికలలో తెలుగుదేశం ఆధ్వర్యంలోని కూటమి అఖండ విజయం సాధించడం పట్ల కొత్తపల్లి ప్రాథమిక సహకార సంఘ అధ్యక్షులు డాక్టర్ సునీల్ కుమార్ చౌదరి హర్షం వెలిబుచ్చుతునట్లుగా తెలుగుదేశం పార్టీ కూటమి శాసనసభ్యులు,పార్లమెంట్ సభ్యులు అధిక సంఖ్యలో గెలవటం కోసం కృషిచేసిన టీడీపీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు,గెల్సిన శాసనసభ్యులకు హృదయపూర్వక శుభాకాంక్షలు, అభినందనలు తెలిపారు.తెలుగు రాష్ట్రాల అభివృద్ధి లో ముఖ్యపాత్ర వహించిన చంద్రబాబు నాయుడు సేవలను జాతీయ స్థాయిలో ఉపయోగించుకోవాలని ఎన్డీఏ కూటమికి ఆయన సూచించారు. నాల్గో పర్యాయం ముఖ్యమంత్రి పదవిని చెపట్టనున్న చంద్రబాబు నాయుడు కి నిజామాబాద్ జిల్లా తెలుగుదేశం పార్టీ నాయకులు,కార్యకర్తల తరపున అభినందనలు తెలిపారు.గత 5సంవత్సరాలుగా పతనావస్థలో ఉన్న ఆంధ్రప్రదేశ్‌ను అభివృద్ధి పథంలో తీస్కొని రావడంతో పాటు ప్రజల స్థితి గతులను మెరుగు పర్చడం,నిరుద్యోగ సమస్యలు తీర్చడం తో పాటు సంపదను సృష్టించడం, అభివృద్ధి చేయడం ,కేవలం చంద్రబాబు నాయుడు కె సాధ్యమని ఆయన అభిప్రాయపద్దారు. చంద్ర బాబు నాయుడుతో పాటు,నారా లోకేష్,పార్టీ నాయకులు, కార్యకర్తలు, పొలిట్ బ్యూరో సభ్యుల కృషి,కూటమి మిత్ర పక్షాల సహకారం తో ఈ గెలుపు కి తోడ్పడ్డాయని ఆయన అన్నారు.తెలంగాణ ప్రాంతంలో తెలుగుదేశం సమస్తాగతంగా బలపడడానికి ఇది సరైన సమయం అని,ఆ దిశలో ఆలోచించాలని అయన విజ్ఞప్తి చేశారు.తెలంగాణా తెలుగుదేశం పార్టీ సామాన్య కార్యకర్తల అభిమానం ఎల్లప్పుడూ పార్టీ పైన,అధినేత చంద్రబాబు పైన అధికంగా ఉన్నాయని ఆయన అభిప్రాయపద్దారు.